విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 13 మార్చి 2025 8 పేజీలు

- విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటర్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలి
- నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలి
- రూ. 3 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలి
- విద్యార్థులు, యువతను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం
- అభివృద్ధి మరిచిన నాయకులను ప్రజలు నిలదీయాలి

విద్యార్థుల భవిష్యత్తుతో

ఆటలాడొద్దు

వైసీపీ 'యువత పోరు'లో నేతల పిలుపు

విశాలాంధ్ర -ఒంగోలు : రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందని వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు, నిరుద్యోగ భృతి బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆధ్వర్యంలో ఒంగోలులో యువత పోరు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో వైసిపి ప్రకాశం జిల్లా ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పేదరికం కారణంగా విద్యార్థులు విద్యకు దూరం కాకూడదని నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ పథకం తీసుకువచ్చారని, దానిని కొనసాగిస్తూ వైయస్ జగన్ గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి వంటి పథకాలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇచ్చేందుకు పాలన సాగించారని

మిగతా 2 లో ...

వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు : వైసిపి ఆవిర్భావ దినోత్సవం ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా వైయస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి జెండాను వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఎగురవేశారు. ఆవిర్భావ దినోత్సవ కేకును వైసిపి ప్రకాశం జిల్లా ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎర్రగొండ పాలెం ఎమ్మెల్యే తాడిపత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, మాజీమంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలు నియోజక వర్గం ఇంచార్జ్ చుండూరి రవిబాబు, కటారి శంకర్

మిగతా 2 లో ...

'చెవిరెడ్డి'పై ఐదు కేసులు నమోదు

41 సీఆర్‌పీ నోటీసులు ఇచ్చిన ప్రకాశం పోలీసులు

2లో

నిర్మాణంలో ఆగిపోయిన గృహాలకు

ప్రభుత్వ సాయం

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో 2019 -2024 మధ్యకాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు గృహాలు మంజూరై వివిధ దశలలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న వాటిని పూర్తి చేసుకోవడానికి అదనంగా ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం అందించే అంశాలపై కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా 16వేల85 వివిధ దశల్లో నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయని తెలియజేశారు. డిసెంబర్ 30 లోపు పూర్తి చేసుకున్న గృహాలకు కూడా అదనపు ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన తెలిపారు. అసంపూర్తిగా ఉన్న గృహాలను పూర్తి చేసుకోవడానికి స్వయం సహాయక సంఘాలకు 50 వేల నుండి లక్ష రూపాయలు వరకు బ్యాంక్‌లోన్ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. 2047 విజన్ సాకారంలో భాగంగా గృహ నిర్మాణం పూర్తి విలువ 1.80 లక్షలకు అదనంగా ఎస్సీ,బీసీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తుందని తెలిపారు.

'శిద్ధా రాఘవరావు'కు అన్నా పరామర్శ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మాజీ మంత్రి శిద్ధా రాఘవరావును గురువారం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైసీపీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు పరామర్శించారు. ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఒంగోలులోని ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న రాఘవరావుని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాంబాబుతో పాటు పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

కదం తొక్కితూ 'యువత పోరు'

విశాలాంధ్ర - బాపట్ల : మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలను మోసం చేశారని యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలమైయ్యారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేరుగ నాగార్జున తెలిపారు. వైసీపీ పిలుపు మేరకు బాపట్ల జిల్లా కేంద్రంలో జరిగిన యువత పోరులో పార్టీ క్యాడర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫీజులు చెల్లించాలి.. నిరుద్యోగ భృతి ఇవ్వాలి.. ఉద్యోగలు కల్పించాలంటూ నినాదాలు చేశారు. స్థానిక రథంబజార్ సెంటర్ నుంచి బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి,చీరాల వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్‌బాబు,వేమూరు వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు, రేపల్లె వైసీపీ ఇన్చార్జి ఇవూరి గణేష్,పర్చూరు వైసీపీ ఇన్చార్జి గాదె మధుసుదన్ రెడ్డి,అద్దంకి వైసీపీ ఇన్చార్జి హానిమి రెడ్డి పార్టీ క్యాడర్ యువతతో కలిసి బాపట్ల కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లారు. కలెక్టరేట్ వద్ద పోలీసులు అనుమతి లేదంటూ భారీకేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నారు. దీంతో వైసీపీ నేతలు పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఎట్టికేలకు భారీకేడ్లు నెట్టుకుని నేతలు క్యాడర్ కలెక్టరేట్‌కు చేరుకుని ప్రాంగణంలో కూర్చుని

మిగతా 2 లో ...

'చెవిరెడ్డి'పై ఐదు కేసులు నమోదు

41 సీఆర్‌పీ నోటీసులు ఇచ్చిన ప్రకాశం పోలీసులు

విశాలాంధ్ర -ఒంగోలు : వైసిపి ఒంగోలు పార్లమెంటు ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై ప్రకాశం జిల్లా పోలీసులు ఐదు కేసులు నమోదు చేశారు. వైసిపి ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొనేందుకు ఒంగోలుకు వచ్చిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి ప్రకాశం జిల్లా పోలీసులు 41 సి ఆర్ పి నోటీసులు అందజేశారు. ఇవి ఎప్పటి కేసులు, ఎప్పుడు నమోదు చేశారు అనే వివరాలను పోలీసులను చెవిరెడ్డి అడిగారు. దీనికి సమాధానంగా పోలీసులు గత ఎన్నికల సమయంలో ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై ఎర్రగొండపాలెం లో మూడు కేసులు, దోర్నాలలో ఒక కేసు, పెదాలు వీటిలో ఒక కేసు నమోదు అయినట్లు వివరించారు. నమోదైన ఐదు కేసులకు సంబంధించి 41 సిఆర్పి నోటీసులు అందించినట్టు వివరించారు. చెవిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తప్పుడు కేసులతో తమను బెదిరించాలని చూస్తే చూస్తూ ఊరుకోమన్నారు. పోరాటాల నుండి పుట్టిన పార్టీ వైసీపీ అన్నారు. తప్పుడు కేసులకు భయపడేది లేదన్నారు. తమ కార్యకర్తలను ఇబ్బంది పెట్టాలని చూస్తే బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అయితే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్‌పై ఒక కేసు, టిడిపి ఇన్చార్జ్ ఎరీక్షన్ బాబు పై ఒక కేసు నమోదు అయిందని, వీరికి కూడా 41 సి ఆర్ పి నోటీసులు ఇచ్చినట్టు పోలీసులు తెలిపారు.

కదం తొక్కితూ 'యువత పోరు'

(మొదటిపేజీ తరువాయి)

నినదించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి అర్జీ అందజేశారు. మీడియాతో డాక్టర్ మేరుగ నాగార్జున మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలల కాలం అయినప్పటికీ విద్యార్థుల మంచి గురించి ఆలోచన చేసే నాయకుడే లేకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో చెల్లించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేసేందుకు తగిన స్థాయిలో రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికలకు ముందు రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీని మరిచారన్నారు.ఉద్యోగం ఇవ్వలేక పోతే నెలకు రూ. 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని ఇచ్చిన హామీని గాలికి వదిలేసారన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభంలో ఆవిష్కరించిన శిల ఫలకాలు తొలగించడం అత్యంత దారుణమైన హేయమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే కోనా రఘుపతి పేర్కొన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై తీవ్రంగా మండిపడ్డారు.తొలుత బుధవారం ఆయన పట్టణంలోని వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు,పార్టీ నాయకులు కార్యకర్తలుతో వైయస్సార్సీపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు జోగి రాజా,జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆట్ల ప్రసాద్ రెడ్డి,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎల్లావుల సోహిత్,మార్పు రత్నం,వడ్డిముక్కల డేవిడ్,చెల్లా రామయ్యా,అడ్డె చందు,కటికల యెహూషువ, కోక్కిలిగడ్డ చెంచయ్య,తన్నీరు అంకమ్మరావు,బాపట్ల మండల వైసీపీ అధ్యక్షులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుంపా రమణమ్మలు కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ శ్రమ నుండి, కార్యకర్తల కష్టం నుండి ఏర్పడిన పార్టీ వైసీపీ అన్నారు. కోర్టు కేసులు వైసిపి ఎదుగుదలను అడ్డుకోలేవన్నారు. తన పై కొత్తగా ఐదు కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. కేసులు తమను భయపెట్టలేవని పేర్కొన్నారు. వైసిపి తిరిగి అధికారంలోకి రావటమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

నైపుణ్యాల అభివృద్ధిపై శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - బాపట్ల :

ప్రభుత్వ ఉద్యోగుల సంస్థాగత నిర్మాణం, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నామని రాష్ట్ర ప్రణాళికాశాఖ ఏపీఎస్ డిపిఎస్ అధికారి శ్రీమంత సాయి తెలిపారు.ఐజిఓటి కర్మయోగి డిజిటల్ శిక్షణా తరగతులు జిల్లా ప్రణాళిక శాఖ ద్వారా స్థానిక కలెక్టరేట్ ఆవరణలో బుధవారం జరిగాయి.ఐజిఓటి కర్మయోగి వెబ్ పోర్టల్ నుంచి ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ శిక్షణా తరగతులు ప్రభుత్వం ఇస్తుందని శ్రీమంత సాయి చెప్పారు.ప్రధమంగా అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు,డివిజన్, మండల స్థాయి అధికారులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు నవీకరణ పొందడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విధివిధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటికి అనుగుణంగా ఉద్యోగులు పనిచేయాల్సి ఉందన్నారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐ జి ఓ టి కర్మయోగి వెబ్ పోర్టల్ కు రాష్ట్ర ప్రభుత్వం

అనుసంధానమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ రాష్ట్రమంతా ప్రారంభమైందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో సిఎఫ్ఎంఎస్ ఐడి ఉన్న ప్రతి ఉద్యోగికి శిక్షణ అవసరమన్నారు. ఈనెల 20వ తేదీలోగా వెబ్ పోర్టల్ నుంచి ఆన్ లైన్ ద్వారా డిజిటల్ శిక్షణ పొందాలన్నారు.ఈ శిక్షణలకు సిఎఫ్ ఎంఎస్ ఐడిని అనుసంధానిస్తున్న నేపథ్యంలో విధిగా శిక్షణ పొందాల్సి ఉందన్నారు.హార్ట్ ఇన్ గవర్నెన్స్,కోడ్ ఆఫ్ కాండాక్ట్ ఫర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్,ఓరియంటేషన్ మాడ్యూల్ ఆన్ మిషన్ లైఫ్ అనే మూడు డిజిటల్ శిక్షణలనే ఉద్యోగి పనితీరును ప్రామాణికంగా చేసుకుంటుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహించినంతకాలం ఈ మూడు శిక్షణల ఆధారంగానే సంస్థాగత నిర్మాణం జరుగుతుందన్నారు.ఒక్కొక్క శిక్షణ కేవలం 18 నిమిషాలు మాత్రమే ఉంటుందని చెప్పారు. శిక్షణ తదుపరి ఆన్‌లైన్‌లో వచ్చే ప్రశ్నావళికి సరైన సమాధానాలు ఇవ్వాల్సి ఉందన్నారు.ఉద్యోగుల నైపుణ్యాలకు మెరుగులు పెట్టడానికే 856 శిక్షణ కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సందేహాలకు ఎస్.హరినాథ్ 9652171785,వి.సృజన 9063494729 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ఉద్యోగులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎండిఓలు తమ పరిధిలోని ఉద్యోగులందరికీ శిక్షణలు ఇవ్వాలని సూచించారు.

విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలొద్దు

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను పూర్తిగా గాలికి వదిలేసారు అన్నారు. విద్యార్థులకు అందవలసిన అన్ని వసతులను కనుమరుగు చేస్తున్నారన్నారు. సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ నిధులను ప్రభుత్వం చెల్లించని కారణంగా విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు టీసీలు ఇచ్చి ఇంటికి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు, యువతకు వైసిపి ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దర్శి ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పడిన పార్టీ వైసిపి అన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ కోసం, స్కాలర్షిప్ల కోసం బడ్జెట్లో కూటమి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించకుండా విద్యార్థులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, లేని పక్షంలో నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని ఇచ్చిన హామీని అధికారంలోకి రాగానే కూటమి నాయకులు మరిచారన్నారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు జగన్ ప్రభుత్వాలు అనుమతులు తెచ్చి నిర్మాణాలు చేపట్టి, ఐదు కళాశాలలను పూర్తి చేస్తే, మిగిలిన 12 కళాశాలలు తమకు వద్దని కేంద్రానికి లేఖ రాసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని ధ్వజమెత్తారు. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను వీధి పాడుచేసి, మంత్రులు విదేశాలలో పర్యటిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతుందన్నారు. ఫీజు రిబర్స్మెంట్ బకాయిలు రూ. 4 వేల 600 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని సంపద అంతా కొందరికి దక్కాలని, వైసిపి వాళ్ళకి ఏ పనులు చేయవద్దని చెప్పిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. గ్రామాలలో అభివృద్ధి

నిలిచిపోయిందన్నారు. గ్రామాలకు వచ్చిన నాయకులను ప్రతి ఒక్కరు నిలదీయాలని పిలుపునిచ్చారు. వెలుగొండ ప్రాజెక్టుకు కనీస నిధులు కూడా కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు వచ్చిన వెంటనే మార్కాపురం మెడికల్ కాలేజ్ కాంట్రాక్టర్ను బెదిరించి తరిమి వేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనన్నారు. తిరిగి వైసిపి అధికారంలో వచ్చేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలను చంద్రబాబు నాయుడు మోసం చేసి పాలన సాగిస్తున్నారన్నారు. విద్యార్థులకు, యువతకు మేలు చేసేందుకు కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లో బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ,మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు నియోజక వర్గం ఇంచార్జ్ చుండూరి రవిబాబు, వైసిపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, కటారి శంకర్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా ఒంగోలు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయాన్ని చుట్టుముట్టారు.

బకాయిలు పెట్టిన వాళ్లే ధర్నాలకు పిలుపునివ్వటం సిగ్గుచేటు

మంత్రి డోలా వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :

తాను పెట్టిన బకాయిలకు తానే ధర్నాలకు పిలుపునివ్వటం చూస్తే జగన్ మానసిక స్థితి సరిగా లేదనిపిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు అమరావతి వెలగపూడి సచివాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన జగన్ సకాలంలో ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించకుండా రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టి...నేడు దానిమీద నిరసనలకు పిలుపునివ్వటం సిగ్గుచేటు. జగన్ పెట్టిన బకాయిలు ఫీజు బకాయిలు ఇప్పటికే మా ప్రభుత్వం రూ. 700 కోట్లు చెల్లించింది. నా ఎస్సీలు అంటూనే జగన్ ఎస్సీ విద్యార్థులకు రూ. 300 కోట్లు బకాయిలు పెట్టారు, అవి మా ప్రభుత్వం చెల్లించింది. కానీ జగన్ మాత్రం ఏమీ ఎరుగనట్టు ధర్నాలకు పిలుపునివ్వడం చూసి ప్రజలు చీత్కరించుకుంటున్నారు. ఉద్యోగాలివ్వకుండా యువతను మోసం చేసింది జగన్ కాదా ? మెగా డీఎస్సీ అన్న జగన్ 5 ఏళ్లలో కనీసం ఒక్క టీచర్ పోస్టు అయినా భర్తీ చేశారా? ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అని 5 ఏళ్లలో ఎన్ని జాబ్ క్యాలెండర్లు ఇచ్చారో జగన్ సమాధానం చెప్పాలి. కమీషన్ల కోసం రాష్ట్రంలో కంపెనీలు తరిమేసి యువతకు ఉన్న ఉపాధి లేకుండా చేసింది జగన్ కాదా? ఇవన్నీ ప్రజలు మర్చిపోయారనుకుంటున్నారా? ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా జగన్ ఆడుతున్న నాటకాల్ని ప్రజలు చీత్కరించుకుంటున్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రతిపక్షాలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదు. నేడు కూటమి పాలనలో ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్నామని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

'యువత పోరు'కు ర్యాలీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని రేపల్లె వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. రాష్ట్ర పార్టీ తలపెట్టిన యువత పోరు కార్యక్రమంలో పాల్గొనేందుకు నియోజకవర్గము నుండి భారీ సంఖ్యలో విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గుళ్ళపల్లి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.4600 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించకుండా తాత్సారం చేస్తూ విద్యార్థులను మనస్థాపానికి గురి చేస్తుందన్నారు.కళాశాల యాజమాన్యాలు పరీక్షల సమయం కావడంతో ఫీజు పూర్తిగా చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలకు నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన తెలియజేసి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీలో నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మునగపాడు చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్లు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని మునగపాడులో వెలసిన చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్ల నేడు అనగా 13న గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరగనుంది. ప్రతి ఏడాది పల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు తిరునాళ్ల నిర్వహించడం ఆనవాయితీ. తొగట క్షత్రియులు ఇలవేల్పు అయిన సౌడేశ్వరి అమ్మ వారిని ఆరాధిస్తారు. మునగపాడు సమీపంలో పలు గ్రామాల్లో చౌడమ్మ చౌడయ్య అనే పేర్లు పెట్టుకుని అమ్మవారిని ఆరాధిస్తారు. కొనకనమీట్ల మండలం తోపాటు పొదిలి, మార్కాపురం, తర్లుపాడు దొనకొండ, దర్శి, కురిచేడు తదితర మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు. తిరునాళ్ల రాత్రికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నాలుగు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో మూడు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసి ప్రబలపై పాటికచేరీలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయనున్నారు. శుక్రవారం తెల్లవారుజామున అమ్మవారి జ్యోతుల ఉత్సవం వైభవంగా జరగనుంది .తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పొదిలి సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు, ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో పటిష్ట బందబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై టి రాజకుమార్ తెలిపారు.

సచివాలయానికి వాటర్ ఫ్రిజ్ బహూకరణ

విశాలాంధ్ర-వెలిగండ్ల : శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ సౌజన్యంతో చైర్మన్ శ్యామల కాశిరెడ్డి వెలిగండ్ల సచివాలయానికి పదివేల రూపాయల విలువగల వాటర్ ఫ్రిజ్ను బహూకరించారు. బుధవారం మండల పార్టీ టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా సచివాలయ సిబ్బందికి అందించారు. ముత్తి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్యామల కాశిరెడ్డి సేవలు అభినంద నీయమన్నారు. ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ సచివాలయానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు వేసవికాలంలో మంచినీటి కోసం ఫ్రిజ్ ను ఏర్పాటుచేసిన శ్యామల కాశిరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఎం.శివన్నారాయణ, వెలిగండ్ల, గోకులం పంచాయతీ కార్యదర్శులు శ్రావణ సంధ్య, రాజశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ పఠాన్ ఖాజా రహం తుల్లాలు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని మూలగుంటపాడు గ్రామానికి చెందిన నక్కా పెద్ద మాలకొండయ్య గత కొన్ని రోజుల క్రితం తప్పిపోయినట్లు, వారి తనయుడు ఫిర్యాదు మేరకు బుధవారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం నక్కా పెద మాల కొండయ్య తండ్రి చిన్న కొండయ్య, 70సం,, యాదవ కులం, సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామానికి చెందిన అతను ఈ నెల 10వ తేదీ ఉదయం 7 గంటలకు ఇంటిలో నుంచి కందుకూరుకి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని, చుట్టుపక్కల వెతికినా సమాచారం లభించనందున, అతని కుమారుడు శ్రీనివాసరావు మంగళవారం రాత్రి ఫిర్యాదు చేయడంతో సింగరాయకొండ యాస్సై బి.మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

పంచాయతీ కార్యదర్శులకు అవగాహన

విశాలాంధ్ర-కొమరోలు : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ కార్పొరేషన్ కు సంబంధించి ఆదరణ త్రీ ద్వారా ముఖ్యమంత్రి బిసి కులవృత్తి చేసుకునే వారికి ఆదరణ కింద పనిముట్లు అందజేయడానికి మరి మండలంలోని అందరూ బీసీ కుల సంఘ నాయకులకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయం కొమరోలు నందు ఏర్పాటు చేయడం జరిగింది. 90శాతం సబ్సిడీతో వారికి అవసరమైన పనిముట్లు అందచేయడానికి అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది. తదుపరి సదరు ఆదరణ పథకం ద్వారా వారికి అవసరమైన పనిముట్ల కొరకు అప్లై చేసుకోవడానికి త్వరలో అవకాశం కల్పిస్తున్నారు. కాబట్టి అందరూ కూడా అప్పటిలోపు సంబంధిత కుల ధ్రువీకరణ పత్రాలు సిద్ధపరచుకోవాల్సిందిగా ఎంపీడీఓ కోరారు.

మాలకొండా రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్

విశాలాంధ్ర-పిసిపల్లి : లక్కుక్క పల్లి పంచాయతీ (డీలర్) బద్దెల మాలకొండారెడ్డి మృతి వైకాపా పార్టీకి తీరనిలోటని కనిగిరి వైసీపీ పార్టీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మాలకొండా రెడ్డి మృతి చెందారని విషయం తెలుసుకున్న ఆయన బుధవారం లక్కుక్కపల్లి స్వగ్రామానికి చేరుకొని మాలకొండా రెడ్డి మృతి దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించినారు. మాలకొండా రెడ్డి మరణం వైకాపా పార్టీకి తీరనిలోటన్నారు. పెద్దాయన మరణం తన మనసు కలచివేసిందని చెబుతా ఇప్పటి వరకు ఆయన పార్టీ కి చేసిన సేవలను గుర్తుచేసుకోని కన్నీటి పర్యంతం అయ్యారు. పెద్దాయన లేని లోటు చాలా బాధాకరమని ఇలాంటప్పుడే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పెద్దాయన మాలకొండా రెడ్డి ఆత్మ శాంతి కలగాలని భగవంతుడని కోరుకుంటున్నానని తెలిపారు.

సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-కొమరోలు : దద్దవాడ సచివాలయాన్ని కొమరోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ మస్తాన్ వలి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అందరూ సచివాలయ ఉద్యోగస్తులతో జి ఎస్ డబ్ల్యు ఎస్ సర్వేల గురించి రివ్యూ చేయడం జరిగింది. అలాగే సచివాలయం ద్వారా జరిగే సర్వీస్ ల గురించి కూడా రివ్యూ చేయడం జరిగింది. ఇందులో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా సంబంధిత ఉద్యోగస్తులకు సూచనలు జారీ చేయడం జరిగింది.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-పామూరు రూరల్ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బయాలజీ ఉపాధ్యాయులు మధుసూదన్ రావు జ్ఞాపకార్థం ఆయన మిత్రబృందం పరీక్ష సామాగ్రి బుధవారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు ఎం రామస్వామి మాట్లాడుతూ పరీక్షల సమయం ఆసన్నమైంది సమయస్ఫూర్తితో పరీక్షలు రాసి మంచి మార్కులను సాధించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండయ్య, మల్లి జిరాక్స్, జి.భోగేశ్వర్, ఎస్ వేణుగోపాల్, యు. ఉత్తమ రావు, సిహెచ్ బసవేశ్వర రావు, కాసిం వలి, సురేంద్ర, కె.కళ్యాణి, ఎస్.కె మస్తానీ, కె రామ శివమ్మ, ఎస్ అరుణ, కె.ప్రతాపరావు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు

విశాలాంధ్ర-పీసీపల్లి : ఖరీఫ్ 2024 సీజన్లో రైతు సోదరులు సాగుచేసి పండించిన కందులను పిఏసిఎస్ ద్వారా ప్రభుత్వ కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయటం జరుగుతుందని కనిగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారి ఈ వెంకటరమణ ప్రకాష్ రావు అన్నారు. మండలంలోని పెద్ద చెర్లోపల్లి పెద ఇర్లపాడు గ్రామాలలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతుల వద్ద కందులు కొనుగోలు చేసిన ఆరు రోజుల్లోపు మద్దతు ధరను నేరుగా రైతన్నల బ్యాంకు ఖాతాలోనికి జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఒక క్వింటాకు కనీసం మద్దతు ధర 7750 రూపాయలకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం రైతన్నలకు అదనపు సౌకర్యాలతో ప్రయోజనాలను చేకూర్చే విధంగా కందులు కొనుగోలు చేస్తుందన్నారు దళారుల మోసపూరిత మాటలను నమ్మకుండా ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరకు కందులను అమ్మాలని తెలియజేశారు. అనంతరం సామాజిక తనకి లో భాగంగా రైతు సేవా కేంద్రంలో మీ పేర్లు నమోదయి ఉన్నాయో లేవో సరి చూసుకోవాలని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఈఓ పుల్లయ్య వీఏఏ శ్రీనివాసరెడ్డి మనోహర్ రైతులు పాల్గొన్నారు.

బిందు సేద్యంతో నీటి పొదుపు, పైరుకు లాభం

విశాలాంధ్ర - తాళ్లూరు: బిందు సేద్యంతో నీటి పొదుపుతో పాటు ఎరువులు ఆదా అవుతుందని వ్యవసాయాధికారి ప్రసాద రావు అన్నారు. మండలంలోని మల్కాపురం, రజానగరం గ్రామాలలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. మిరప పంటకు ఇన్ లైన్ డ్రిప్ చాలా అనువైనది ఉపయోగించాల్సిన విధానం గురించి వివరించారు. డ్రిప్ తో పాటు మల్చింగ్ కూడ అనుసరించినట్లయితే కలుపు నివారణ, రసం పీల్చే పురుగుల తీవ్రత తగ్గుతుందని చెప్పారు. మిరపలో నాణ్యమైన కాయ ఉత్పత్తికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. వీఏఏ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులను ఆదుకోవాలి

– ఎపిటిఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర – తాళ్లూరు: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో వంట తయారు చేసే కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులు పెరిగిన నిత్యావసర ధరలతో పాటు మెను చార్జీలు, గౌరవ వేతనం పెంచక పోవటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎపిటిఎఫ్ తాళ్లూరు మండల శాఖ గౌరవ అధ్యక్షులు పోలం రెడ్డి సుబ్బా రెడ్డి, గౌరవ అధ్యక్షుడు గుండూరి నాగ రాజు, ప్రధాన కార్యదర్శి నారి పెద్ది శ్రీనివాస రావు అన్నారు. 30 మంది విద్యార్థులు పైన ఉన్న విద్యార్థికి రూ.15లు, లోపు ఉన్న విద్యార్థులకు 20లు చెల్లించాలని కోరారు. గతంలో రాగి జావ కాచి ఇచ్చిన ఏజెన్సీ నిర్వాహకులకు రూపాయి కూడ ఇవ్వలేదని అన్నారు. బిల్లులు కూడ సకాలంలో చెల్లించి ఏజెన్సీలను ఆదుకోవాలని లేదంటే వారి గౌరవ వేతనం కూడ విద్యార్థులకే ఖర్చు పెట్టటం చూస్తుంటే చాలా బాధకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేసారు.

క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం

విశాలాంధ్ర – తాళ్లూరు: మండలంలోని బొద్దికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఉపాధ్యాయుడు గుండూరు నాగ రాజు స్థాన విలువల గురించి టీ ఎల్ ఎం ఉపయోగించి చక్కగా వివరించారు. విద్యార్థుల ప్రగతి, పరీక్షల గురించి చర్చించారు. కాంప్లెక్స్ చైర్మన్ పి సుబ్బా రావు, కన్వీనర్ కె శేషు, సీఆర్పి పులి మారుతి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ వెంకాయమ్మ, శేషు, కరీంలు పాల్గొన్నారు.

సింగరకొండ తిరునాళ్లకు ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర – అద్దంకి : ఈనెల 14న జరగనున్న సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి 70వ వార్షిక తిరునాళ్లకు అద్దంకి ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ బెల్లం రామమోహన్‌రావు బుధవారం తెలిపారు. 35 బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికుల నుంచి సాధారణ చార్జీలు వసూలు చేస్తామన్నారు.

ఆదరణపై అవగాహన

విశాలాంధ్ర – చీరాల రూరల్ : చీరాల మండలం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని గ్రామాల నుండి హాజరైన వివిధ కులవృత్తి సంఘాల నాయకులు, కార్పొరేషన్ల ప్రతినిధులకు ఆదరణ-3 పథకంపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ పి.శివ సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆదరణ-2లో 13 రకాల కేటగిరుల్లో 335 రకాల పనిముట్లు అందించినట్లు తెలిపారు. ఆధునిక పనిముట్లు వాటి నాణ్యత, లభ్యత, ఏజెన్సీల వివరాలు అందించారు. ఈ మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న చేనేత ప్రతినిధులు సెన్సార్ కలిగిన మోటార్లు కావాలన్నారు. రజక వృత్తిదారులు గ్యాస్, కరెంటులతో నడిచే ఇస్త్రీ పెట్టెలు ఉపయోగంగా ఉంటాయన్నారు. నూర్ బాషా ప్రతినిధులు పరుపులు, దిండ్లు తయారీకి దూది ఏకే మిషన్లు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీ ఆర్అండ్ఆర్‌డిఏ రామకృష్ణ, సిబ్బంది, వృత్తి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర – కొరిశపాడు : మండలంలోని కుర్రవానీపాలెం రావినూతల గ్రామాలలో సర్పంచ్ చాట్ల విజయ వీణా అధ్యక్షతన బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు ట్రాక్టర్ పరికరాలు, మందు పిచికారి యంత్రాలు కావలసిన రైతులు గ్రామ సచివాలయంలోని వ్యవసాయ సహాయకులకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈ యంత్ర పరికరాలు సన్నా చిన్నకారు ఎస్సీ, ఎస్టీ రైతులకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం విహెచ్ఏ రాణి సేంద్రియ వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

సింగరకొండ తిరునాళ్లు ప్రారంభం

విశాలాంధ్ర – అద్దంకి : సింగరకొండ లక్ష్మీ నరసింహస్వామి, ప్రసన్నాంజనేయ స్వామి వార్ల 70వ వార్షిక తిరునాళ్ల ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. ప్రారంభంలో భాగంగా బుధవారం ఉదయం ధ్వజస్తంభదాత పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మేదరమెట్ల శంకరా రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీప స్థాపన, మండపరాధన నిర్వహించారు. అనంతరం ధ్వజ పతాక పూజ నిర్వహించి ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రవేత్తంగా నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి తిరునాళ్ల ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తిరునాళ్ల ప్రత్యేక అధికారిని శ్రీశైలం భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ రవణమ్మ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ తిమ్మా నాయుడు, వేద పండితులు హరి శంకర అవధాని, ఆలయ పూజారులు, సంధి రెడ్డి శ్రీనివాసరావు, సంధి రెడ్డి రమేష్, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రధాన తిరునాళ్ల 14వ తేదీ శుక్రవారం జరగనుంది. ఇప్పటికే సింగరకొండ ప్రాంతంలో రంగులరాట్నాలు, జెయింట్ వీల్స్, సర్కస్లు ఏర్పాటు చేశారు. పలు సామాజికవర్గాల వారు సత్రాల వద్ద అన్నదాన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. తిరునాళ్ల ఉత్సవాలకు అద్దంకి నుంచి మూడు విద్యుత్ ప్రభలు, సింగరకొండపాలెం నుంచి రెండు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నారు. తిరునాళ్లకు వచ్చు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ తిమ్మా నాయుడు తెలిపారు.

పంటలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

విశాలాంధ్ర – యద్దనపూడి : రైతులు తాము సాగు చేసిన పంటలను ప్రభుత్వం నిర్ణయించిన కొనుగోలు కేంద్రంలో అమ్ము కోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మేరమ్మ అన్నారు. మండలంలోని చిమటవారిపాలెం, వింజనం పాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 5421 ఎకరములలో రైతులు శనగ పంటను సాగు చేశారని, పంట కోతలు కోసిన తరువాత 12 శాతం శనగ పైరులో తేమ, ఇతర నాణ్యత ప్రమాణాలు పాటించి రైతులు రైతు సేవ కేంద్రాల వద్ద మార్క్ ఫ్యాడ్ ద్వారా తమ పంటలను అమ్ముకోవాలని, ప్రభుత్వం కనీస మద్దతు ధర క్వింటాల్‌కి రూ.5650 శనగకి ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో వజ్జా సుబ్బరామయ్య, సాదినేని రంగారావు, సాదినేని సుధీర్, వివిఏ సుదర్శన్, లీలా శాంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మండల సాధారణ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర – చెరుకుపల్లి : మండల సర్వసభ్య సమావేశం అధ్యక్షులు మత్తి దివాకర రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండలంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై డిపార్ట్మెంటులపై సమీక్ష 2025–26 సంవత్సరానికి తయారుచేసిన మండల అభివృద్ధి ప్రణాళికపై చర్చించి సభ్యులు ఆమోదం తెలిపారు. మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, రుణాలు, మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్ష కార్యక్రమం, ఆదరణ పథకం తదితర కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సమావేశంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీ మెంబర్లు, పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మాలకొండా రెడ్డి మృతి బాధాకరం

విశాలాంధ్ర–పిసీపల్లి : లక్ష్మక్క పల్లి పంచాయతీ (డీలర్) బద్దెల మాలకొండారెడ్డి అకాల మరణం చాలా బాధాకరం అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పిఏ ప్రసాద్ రెడ్డి అన్నారు. మాలకొండా రెడ్డి మరణవార్త విన్న ఆయన బుధవారం లక్ష్మక్కపల్లి స్వగ్రామానికి చేరుకొని మాలకొండారెడ్డి పార్థీవ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించినారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాలకొండా రెడ్డి పెద్దకుమారుడితో ఫోన్లో మాట్లాడి పెద్దాయన లేని లోటు చాలా బాధాకరమని ఇలాంటప్పుడే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు ఉగ్ర పిఏ ప్రసాద్ రెడ్డి వెంట ఒంగోలు పార్లమెంటు బీసీ సెల్ కార్యదర్శి కోమటిగుంట్ల వీరయ్య, లక్ష్మక్క పల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు మూలే మాలకొండారెడ్డి చింతగుంపల్లి డీలర్ మల్లికార్జున్ రెడ్డి పెద ఇర్లపాడుపాడు డీలర్ పోలు కొండారెడ్డి, దేశిరెడ్డి పల్లె డీలర్ తిరుపాల్ వారి కుమారులు లక్ష్మణ్ రెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రైతు సేవా కేంద్రాల్లో రైతుల వివరాలు

విశాలాంధ్ర – యద్దనపూడి : రైతులు గత ఏడాదిలో ఈ క్రాఫ్ట్ చేయించుకున్న రైతుల వివరాలు దండోరా ద్వారా, సామాజిక మాధ్యమాలలో, రైతు భరోసా కేంద్రాల్లో, ఉంచినట్లు ఏఈఓ మధుప్రియ అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలో రైతులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అనంతవరం గ్రామంలో మొత్తం 480 సర్వే నెంబర్లు ఉండగా వాటిలో 705 ఎకరాలను శనగ పంటను, 1074 ఎకరాల్లో పొగాకు పంటను, మూడు ఎకరాల్లో మొక్కజొన్న, పంటను సాగు చేయగా, 219 మంది రైతులు 1782 ఎకరాలకు సంబంధించి ఈ గ్రాఫ్ చేయటం జరిగిందన్నారు. ఈ క్రాఫ్ట్ చేయించుకున్న రైతులకు సున్నా వడ్డీ రుణాలు, పంటకు మద్దతు ధర, ఉత్పత్తులను కొనుగోలు కేంద్రంలో అమ్ముకొనుటకు, ఉచిత పంటల భీమా, పంట నష్టపరిహారం పొందవచ్చున్నారు. ఈక్రాఫ్ట్‌కు సంబంధించి ఏమన్నా అభ్యంతరాలు ఉంటే, రైతులు 3 రోజులలో తెలియజేయాలని మరలా తుది జాబితా విడుదల చేస్తే తర్వాత ఎలాంటి మార్పులు ఉండవని తెలియజేశారు. ఈ అవకాశంను, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివరావు, కొరటాల వీరయ్య చౌదరి, రైతులు పాల్గొన్నారు.

వీఐపీ,వీవీఐపీ భద్రతపై అప్రమత్తం

జిల్లా ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : ముఖ్యమైన ప్రముఖుల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ దామోదర్ అన్నారు. పోలీస్ శాఖలలో విధులు నిర్వహిస్తున్న పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ లకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ పలు సూచనలు తెలియచేసారు. జిల్లావ్యాప్తంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖుల, అత్యంత ప్రముఖుల వద్ద వారి యొక్క వ్యక్తిగత భద్రత నిర్వహించే పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ తమను తాము రక్షించుకుంటూ, తాము రక్షణ కల్పించవలసిన ప్రముఖులకు ఎలాంటి ప్రమాదం లేకుండా వారికి భద్రత అందించా లన్నారు. ప్రముఖ వ్యక్తులకు అహర్నిశలు వెన్నంటే ఉంటూ రక్షణ కల్పించ వలసిన బాధ్యత పిఎస్ఓలదేన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐ రమణ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సందాని కుటుంబ సభ్యులకు 'కదిరి' పరామర్శ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి పట్టణానికి చెందిన షేక్ సందాని ఇటీవల గుండెపోటుతో అకాలమరణం చెందిన విషయం విదితమే. బుధవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సందాని గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీడీపీ లో తన వెన్నంటే ఉండి తన విజయానికి కృషి చేసారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ జిలానీ, మాజీ కౌన్సిలర్స్ షేక్ ఫయాజ్, రహీమ్, బొట్టు శ్రీను, షరీఫ్, రహమాన్, బిసి సంఘం నాయకులు బత్తుల ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

'యువత పోరు'కు చీమకుర్తి నాయకులు

విశాలాంధ్ర-చీమకుర్తి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశం మేరకు ప్రకాశం జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగు యువత పోరు కార్యక్రమానికి చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హాజరైన చీమకుర్తి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ అన్నారు. జిల్లా పౌరసరఫరాల సంస్థ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కనపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిడిపి మండలాధ్యక్షుడు తేళ్ల మనోజ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఏర్పాటుచేసిన సభలో మనోజ్ కుమార్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు వద్ద పంటను కొనుగోలు చేసి నెలలు తరబడి నగదు జమ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటినుండి రైతుల అభివృద్ధి,సంక్షేమం కోసం అనేక పథకాలు అందించటం జరుగుతుందన్నారు. కనపర్తి ఎత్తిపోతల పథకం పరిధిలో వరి సాగు చేపట్టిన రైతులకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండల వ్యవసాయ అధికారి వెంకట్రావు మాట్లాడుతూ ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ఒక రైతు ఎకరానికి గరిష్టంగా 29 క్వింటాలు అమ్ముకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందన్నారు. సాధారణ రకం ధాన్యానికి క్వింటాకు 2300, ఫైన్ రకానికి 2320 మద్దతు ధరను అందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టొబాకో గ్రోయర్ కోపరేటివ్ సొసైటీ పర్సన్ ఇంచార్జ్ బి.శ్రీనివాసరావు, సొసైటీ ఇన్చార్జి హరినాథ్ బాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు ఏడుగుండ్ల వెంకటేశ్వరరావు, కనపర్తి ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ఈదర వెంకట కృష్ణారావు, కార్యదర్శి నడిపినేని శేషగిరిరావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైసీపీ ధ్యేయం

విశాలాంధ్ర-మార్కాపురం : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఆవిర్భవించిందని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు అన్నారు. వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నా రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అన్నా రాంబాబు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా లేకపోయినా రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు సంపూర్ణ న్యాయం జరిగిందని అన్నారు. వారి ఆర్థికాభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి సమాజంలో వారికి ప్రత్యేక గౌరవాన్ని కల్పించిందని ఆయన అన్నారు. ఎన్డీఏ కూటమి హయాంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థులు మధ్యలోనే తమ చదువులకు విరామం పలుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి పరిపాలన తీరు పట్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్అలీబేగ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, మునిసిపల్ చైర్మన్ సిహెచ్ బాలమురళీకృష్ణ, పార్టీ నాయకులు డాక్టర్ సిహెచ్ కనకదుర్గ, కంది ప్రమీలారెడ్డి పాల్గొన్నారు.

కరూర్ వైశ్య బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం

విశాలాంధ్ర - ఒంగోలు : కరూర్ వైశ్య బ్యాంక్ (కేవీబీ) ఈ రోజు ఒంగోలులో తమ నూతన శాఖను ప్రారంభించింది. 35 వార్డు మంగమూరు డొంక వద్ద గ్రౌండ్ ఫ్లోర్ లో ఈ శాఖను ఏర్పాటు చేశారు. సోమవారం జరిగిన ప్రారంభోత్సవ సభలో పాల్గొన్న ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు ఈ కొత్త శాఖను ప్రారంభించారు. ఈ శాఖ పొదుపు, కరెంట్ ఖాతాలు సహా డిపాజిట్లు, రుణాలు వంటి సమగ్రమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తుందని ఈ సందర్భంగా కేవీబీ ప్రాంతీయ ప్రతినిధి చెప్పారు. కొత్త శాఖ అన్ని ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను కస్టమర్ల నిర్దిష్ట అవసరాలను కూడా తీరుస్తుందన్నారు. రిటైల్, సంస్థాగత, వినియోగదారుల రుణాలను కవర్ చేసే బ్యాంకింగ్ ఉత్పత్తులు, ఆర్థిక సేవల యొక్క మొత్తం సేవలను అందిస్తుందన్నారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యాలను కేవీబీ అందిస్తుందని, బ్యాంక్ యొక్క మొబైల్ బ్యాంకింగ్ యాప్ కేవీబీ డిలైట్ 150కి పైగా ఫీచర్ల ద్వారా ఆర్థిక, ఆర్థికేతర సేవల సౌలభ్యాన్ని అందిస్తుందని తెలిపారు.

ప్రభుత్వ మహిళా కళాశాలలో గెస్ట్ లెక్చర్

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత అధ్యాపకునిగా పనిచేస్తున్న డాక్టర్ సిహెచ్ మాణిక్యరావుచే ఇంటర్‌డ్యూసింగ్ టు క్రిప్టోగ్రఫీ అనే అంశంపై అతిథి ఉపన్యాసము ఏర్పాటు చేయబడింది. 28 సంవత్సరాల అధ్యాపక అనుభవము మరియు పరిశోధనాత్మక అనుభవము కలిగిన మాణిక్యరావు వారి అనుభవమును మరియు పరిశోధనాత్మకతను క్రోడీకరించి గణిత శాస్త్ర అనువర్తనాలు క్రిప్టోగ్రఫీలో ఏ అంశాలలో విస్తరించి ఉన్నాయో చాలా వివరముగా విద్యార్థులకు వివరించిరి. విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో ఉపన్యాసమును ఆలకించి క్రొత్త విషయములను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణి,గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కే. కేజీయ మరియు అధ్యాపకురాలు శ్రీమతి బి శ్రావణి పాల్గొన్నారు. జె యన్ సురేష్ కుమార్ ఈ కార్యక్రమమునకు టెక్నికల్ విషయాలలో సహకరించినారు.

నాలుగు గడ్డివాములు దగ్ధం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని బాదినేని పల్లె గ్రామంలో బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దాదాపుగా నాలుగు గడ్డివాములు దగ్ధమైనాయి వేసవికాలం పశువుల మేతకు తెచ్చి పెట్టుకోవడంతో రైతులు ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో కాళీ రైతులు గిద్దలూరు ఫైర్ ఇంజన్ సాయంతో మంటలు ఆర్పారు. వీటి విలువ సుమారు ఒకటిన్నర లక్ష రూపాయలు ఉంటుందని అంచనా వేశారు.

జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా గద్దం కవిత ఏకగ్రీవం

విశాలాంధ్ర-ఒంగోలు : టంగుటూరు మండలం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి గద్దం కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం ఒంగోలులోని టిటిడిసి కార్యాలయంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఎన్నిక జరిగింది. 38 మండలంలోని మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆఫీస్ బేరర్స్ ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిరుతోటి నరసింహారావు ఎన్నికల అధికారిగా రాచర్ల ఎపియం రమేష్ బాబు లీగల్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య ఎన్నికల ప్రక్రియ జరిపించారు.అంతకు ముందు జిల్లా సమాఖ్య మహాసభ జరిగింది..ఈ సభకు మాజీ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి గోవిందమ్మ అధ్యక్షతన జరిగింది. అనంతరం నూతన కమిటీని ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.

నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి

ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్, నేరాలు అండ్ ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్య కలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు ఒంగోలు చెందిన ఒక్కంటి నవీన్ రుద్ర, బిందు హేచరీ, ఈతముక్కల అనే వ్యక్తి, అర్ధవీడుకు చెందిన సీడ్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్‌కె జిలాని మరియు గెలిమిరెడ్డి తిరుపతి రెడ్డి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీకి అత్యాధునిక సాంకేతికత కూడిన డీజేఐ ఎయిడ్ 3ఎస్ డ్రోన్ కెమేరాలను అంద చేసినారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్‌లను బహూకరించడం అభినందనీయ మన్నారు. డ్రోన్‌లను కొత్తపట్నం, అర్ధవీడు పోలీస్ స్టేషన్‌లకు జిల్లా ఎస్పీ గారు అందచేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్య కలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/నిశిత ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కంభం సీఐ మల్లికార్జున రావు, కొత్తపట్నం ఎస్సై సుధాకర్, అర్ధవీడు ఎస్సై సుదర్శన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అండగా వైసీపీ : కరణం వెంకటేష్

విశాలాంధ్ర - చీరాల : ప్రజలకు అండగా వైసీపీ ఎల్లప్పుడూ నిలబడుతుందని వైఎస్ఆర్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం వైసీపీ 15ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చీరాల గడియార స్తంభం సెంటర్లోని దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కరణం వెంకటేష్ మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ ప్రజల కష్టాలల్లో నుంచి పుట్టిన పార్టీ అన్నారు. సంక్షోభాలు వైసీపీకి కొత్త కాదని ప్రజల మనసులు గెలిచి రాబోయే ఎన్నికల్లో మనమే రాబోతున్నమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి బాపట్ల పట్టణంలోని ఫీజు పోరు కార్యక్రమానికి బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో చీరాల మునిసిపల్ ఇన్చార్జి చైర్మన్ బొనిగల జైసన్ బాబు, వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గూడవల్లి, కనగాలలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పంట నమోదు కార్యక్రమం పూర్తయిన సందర్భంగా మండల వ్యాప్తంగా 14914 ఎకరాల రైతులు నమోదు చేయించుకున్నట్లుగా మండల వ్యవసాయ అధికారి ఏ.మహేష్ బాబు తెలిపారు. బుధవారం గూడవల్లి, కనగాల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంట నమోదు చేయించుకున్న రైతుల జాబితాను ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శనలో పెట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మద్దతు ధరకు శనగల కొనుగోలు

విశాలాంధ్ర - అద్దంకి : శనగలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని నాగులపాడు, వేలమురిపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ శనగలు ప్రభుత్వ మద్దతు ధర రూ.5650లుగా నిర్ణయించిందని బహిరంగ మార్కెట్లో అంతకన్నా తక్కువ ఉంటే ప్రభుత్వం మద్దతు ధర కల్పించడం జరుగుతుందన్నారు. రబీలో సాగుచేసిన పంటలు మొక్కజొన్న రూ. 2225లు, కందులు రూ. 7550లు క్వింటా ఒకటికి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. గోనె సంచులు ప్రభుత్వమే సరఫరా చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు అనూష తదితరులు పాల్గొన్నారు.

డీఎల్పీఓ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల డివిజనల్ పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎన్.కుమారస్వామి బుధవారం వెస్ట్ బాపట్ల గ్రామ సచివాలయంలో డిఎల్పిఓ కార్యాలయంను ప్రారంభించారు. బాపట్ల డివిజన్ పరిధిలోని ఆరు మండలాల ప్రజలు, గ్రామ పంచాయతీ సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు తమ సమస్యలు పరిష్కారం కోసం వెస్ట్ బాపట్లలోని డీఎల్పీఓ కార్యాలయంని సంప్రదించాలని కుమార్ స్వామి తెలిపారు. పిట్టలవానిపాలెం, కర్లపాలెం ఇఓపిఆర్ ఆర్డీలు అమర్తలూరి ఎలీషా బాబు, అయినంపూడి శ్రీనివాసరావు, పలువురు పంచాయతీ కార్యదర్శులు డిఎల్పిఓను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జగన్ అసమర్థత వల్లే ప్రజలపై ట్రూ అప్ ఛార్జీల భారం

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : జగన్ రెడ్డి అసమర్థ పాలన వల్లే రాష్ట్ర ప్రజలపై ట్రూ అప్ చార్జీల భారం పడిందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గత వైసీపీ పాలనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన విద్యుత్ సంస్కరణలపై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడారు. గత వైసీపీ పాలనలో విద్యుత్ రంగాన్ని నష్టాల బాట పట్టించారని, సాంప్రదాయ విద్యుత్ను ప్రోత్సహించకుండా థర్మల్ విద్యుత్ను కొనుగోలు చేసి ట్రూ అప్ చార్జీల పేరుతో రూ. 15 వేల కోట్లు, డిస్కమ్ ల మీద అదనంగా రూ. 9 వేల కోట్లు, ఆర్థిక భారం రాష్ట్ర ప్రజల పై మోపాడని, 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్‌రెడ్డి దే అన్నారు. అదే విధంగా రైతుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చి రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రైతులకు వెన్నుపోటు పొడిచారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం ప్రజల పై ఎటువంటి విద్యుత్ చార్జీల భారం మోపలేదని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజల పై ఎటువంటి ఆర్థిక ఇబ్బందులున్న ఎస్సి, ఎస్టీలకు పీఎం సూర్య గర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్ అందించే విధానానికి సీఎం చంద్రబాబు గారు, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్, మిగులు విద్యుత్ లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. గ్రామ స్థాయిలో లైన్ మెన్ల కొరతను భర్తీ చేయాలని స్పీకర్‌ని కోరారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కనిగిరి: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో బుధవారం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ 15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడిచిన వైసిపి పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే వైఎస్ఆర్‌సీపీ లక్ష్యమని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పరితపించే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. 2029లో జరగబోయే ఎన్నికల్లో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని దానికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫార్, గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరి రెడ్డి, మితికల గురవయ్య, సూరసాని మోహన్ రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, పులి శాంతి తదితర వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు అభిమానులు పాల్గొనడం జరిగింది.

వాణిజ్య రంగాల రక్షణకు చట్టాల ఏర్పాటుపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశంలోని వాణిధ్య రంగాల కొరకు చట్టాల అవసరం మరియు ఏర్పాటుపై పరిశోధన,సర్వే,అధ్యయనం, ప్రస్తుత స్థితి, రక్షణ, చట్టాల ఏర్పాటుపై మద్దతు,అభ్యంతరాలు, కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దీనికి కేంద్ర వాణిధ్య మరియు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానమిస్తూ దేశంలోని వాణిధ్య రంగాల రక్షణ కొరకు చట్టాల అవసరం, ఏర్పాటుపై చట్టం న్యాయ మంత్రిత్వ శాఖ ఆదేశాలతో లా కమిషన్ ఆఫ్ ఇండియా సర్వే చేసిందని, వ్యాపార రంగ సేవలు, రహస్యాల రక్షణకు న్యాయవ్యవస్థ ప్రతినిధులు, విద్యావేత్తలు, విదేశీ - భారత ప్రభుత్వ మరియు పరిశ్రమల ప్రతినిధుల నుండి అభిప్రాయాలను ఆహ్వానించి సేకరించిందని తెలిపారు. సేకరించిన అభిప్రాయాల అనుసరించి, వాణిధ్య రంగాల ప్రత్యేక రక్షణ విధానంపై లా కమిషన్ 2024 మార్చిలో "ట్రేడ్ సీక్రెట్స్ అండ్ ఎకనామిక్ ఎస్పియో నెజ్" నివేదికను రూపొందించి వాణిధ్య రంగాల కొరకు చట్టాల ఏర్పాటుకు ప్రభుత్వానికి శిఫార్సు చేసిందని తెలిపారు.వాణిధ్య రంగాల ప్రత్యేక రక్షణ విధానం - చట్టాలపై అవగాహన పెంపుచేయుటకు 2023 జూలైలో సదస్సు నిర్వహించారని, దేశంలో పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించుచున్నారని కేంద్ర మంత్రి తెలియజేశారు.

జనసేనలో చేరిన మూలపాలెం యువత

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బాపట్ల రూరల్ మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు ఆధ్వర్యంలో మూలపాలెం గ్రామానికి చెందిన బెజ్జం బాబురావు, భూపతి సాయి తేజ, గర్నే పూడి క్రీస్తుబాబు, మిక్కిలి సురేష్, పేరం చిన్నలను జనసేన పార్టీలోకి నియోజక వర్గ జనసేనపార్టీ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలు, సిద్ధాంతాలు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. వెంకటశివనారాయణ ఆయన మాట్లాడుతూ జనసేనా పార్టీ అధినేత ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు 14వ తేదీన పిఠాపురం చిత్రాడలో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు ప్రతి ఒక్కరు పాల్గొని జనసేన పార్టీ ఆవిర్భావసభ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్, దమ్మన్నవారిపాలెం సర్పంచ్ గుర్రపుశాల వెంకటేశ్వరమ్మ సుబ్బరాజు, పడమటి ధర్మారావు, సత్యనారాయణ మాస్టారు, కొక్కిరాల రాజేంద్ర, గంట నాగమల్లేశ్వరరావు, బడే అంకమ్మరావు, కెఆర్‌కే నాయుడు, సంగీతం ఏసోబు, చిల్లపల్లి ఏసోబు, జనసైనికులు, జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని రేపల్లె నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఈపూరు గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గుళ్ళపల్లిలోని ఈవీఆర్ మెమోరియల్ హాస్పిటల్‌లో నియోజకవర్గ నాయకులుకార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వారించిన వినకుండా ఓదార్పు యాత్ర చేపట్టి దేశాన్ని శాసించిన సోనియా గాంధీ మాటను ధిక్కరించి,తండ్రి ఆశయ సాధన కోసం పార్టీని స్థాపించిన మేరునగధీరుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.నేరాలు ఆరోపించి జైలులో వేసినా బెదరకుండా ప్రజా శ్రేయస్సు కోసం పార్టీని నడిపిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు.స్థాపించిన తొలినాళ్లలో అధికారం దక్కనప్పటికీ ప్రజా పక్షాన తన గళం వినిపిస్తూనే వచ్చారన్నారు.చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఏ పార్టీకి దక్కనంత మెజారిటీతో అసెంబ్లీ సీట్లు గెలిచి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మతి దివాకర రత్న ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ నాయకులంతా మొక్కవోని దీక్షతో సంఘటితంగా పోరాడి జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేసేదాకా విశ్రమించొద్దన్నారు. ఆయన స్థాపించిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో ఉన్నాయని వాటిని ఇప్పుడు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దుంది వెంకటరామిరెడ్డి, చీమట బాలాజీ,రేపల్లె పట్టణ మహిళా అధ్యక్షురాలు ఉమారాణి,నగరం మండల మహిళా అధ్యక్షురాలు అమూల్య,పార్టీ నాయకులు పులిగడ్డ శ్రీనివాసరావు,విద్యార్థి విభాగం నాయకుడు వసీం, కాశీ ప్రభాకర్, లక్ష్మణ్, పాపారావు, గాలిమోటు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పామూరు : వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రమైన పామూరులో ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కార్యాలయం ఎదుట ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. తదుపరి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి 15వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను రూపొందించి పేద ప్రజలను హార్దికముగా ఆదుకోవడం జరిగిందన్నారు. అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి,కో-ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, ఇరి కృష్ణారెడ్డి,ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షులు శ్రీ రామ్ శ్రీనివాసులు, ఎంబిటి నాయబ్ రసూల్, బారా షరీఫ్, ఎలిక అచ్చయ్య, తుపాకుల ఆంజనేయులు, సుత్తినేని రమణయ్య, షేక్ రసూల్ ఖాన్, భవాని వెంకటేశ్వర్లు, సూరేపోగు మాల్యాద్రి, యేండ్లూరి సాల్మన్, ఆంద్ర తిరుపాలు, మస్కం మాధవ, దబ్బుకొట్టు వెంకటేష్,ఇరి వెంకటేష్, పాలేటి ప్రేమ్ కుమార్, బి.జ్యోతిరావు, గడ్డం వెంకట నారాయణ రెడ్డి,చల్లా నారాయణ, తుపాకుల అంజిరెడ్డి, ముల్లంగి రవీంద్ర రెడ్డి, బాధభాగ్ని రాజు, పేరం కొండారెడ్డి, చెన్నూబోయిన శ్రీను,వెగ్గలం బాల బ్రహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట ముసాయిదా జాబితా విడుదల

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఈ పంట సామాజిక తనిఖీ ముసాయిదాను ప్రచురించడం జరిగిందని వ్యవసాయ సంచాలకులు ఈ.వి రమణ తెలిపారు. మండలంలోని హుస్సేన్ పురం, చోడవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట సామాజిక తనిఖీ ముసాయిదా ను అన్ని రైతు సేవా కేంద్రాల యందు ప్రచురించడం జరుగుతుందని రైతులు అభ్యంతరాలు ఉన్నట్లయితే రైతులు రబి సీజన్లో ఈ పంట పండించి పేరు నమోదు కానట్లయితే సర్వేనెంబర్, ఖాతా, విస్తీర్ణం ఎటువంటి మార్పులు ఉన్న చేసుకోవాలని ఆయన తెలిపారు. కందుల కేంద్రాన్ని వెలిగండ్లలో త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు రైతులు తమ పండించిన కంది పంటను కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవచ్చని తెలిపారు. మార్క్ ఫెడ్ ద్వారా క్వింటా 7550 రూపాయలుగా నిర్ణయించారని తేమశాతం 12శాతం కంటే ఎక్కువ ఉండరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రంగాకృష్ణ, రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

నట్టలనివారణ మందు పంపిణీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉలగల్లు, కమ్మవారిపాలెం, రాజగోపాల్ రెడ్డి నగరం. వేముల, బసాపురం, నందమూరి నగర్, పలుగురాళ్ళ తండా, పులిపాడు, తదితర గ్రామాలలో బుధవారం గొర్రెలకు, మేకలకు, దూడలకు నట్టల నివారణ మందు తాపించినట్లు పశువైద్యాధికారిని ఎం విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూగజీవాలలో ఈ మందు తాపించడంవలన నులిపురుగులు, ఏలిక పాములు నశించి జీవాల ఎదుగుదల పెరిగి ఆరోగ్యంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

రబీ ఈ-పంట నమోదు సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-దొనకొండ: రబీలో ఈ పంట నమోదు చేసుకున్న రైతుల వివరాలను రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శనగా ఉంచినట్లు వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. చందవరం రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ రైతు పేరు, సర్వే నంబర్, విస్తీర్ణం మొదలైన వివరాలు సరి చూసుకోవాలని, లేనట్లయితే అక్కడే దరఖాస్తు ఫారం నింపి వివరాలు అందించాలన్నారు. మార్పులు, చేర్పుల అనంతరం తుది జాబితాను ఈ నెల 22వ తేది రైతుల సందర్శనార్థం రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శనకు ఉంచనున్నట్లు తెలిపారు. సహాయకులు సురేంద్ర, యోగేశ్వరరావు, రైతులున్నారు.

పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ శానిటైజర్ (ఆయా) కార్మికుల సమస్యలపై ధర్నా చేసి అనంతరం గిద్దలూరు ఎమ్మార్వోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు టీ ఆవులయ్య బి నరసింహులు మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ పాఠశాల పరిసరాలను పరిశుభ్రం ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న స్కూల్ శానిటైజర్లకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భధ్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, కార్మికుల కొందరికి పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని అన్నారు. నెలకు 6000 రూపాయల తోటి కార్మికుల కుటుంబాలు బతకాలంటే ఇబ్బందిగా ఉంటుందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలని అన్నారు. 2024 జనవరి నుండి మార్చి దాకా, పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో స్కూల్ శానిటైజర్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె షబీర, వై రాధా, మేరీ, జహీరా సీఐటీయూ నాయకులు డి థామస్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వం పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు కొల్లా రాజమోహనరావు డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం రైతులు ధర్నా నిర్వహించారు. మాట్లాడుతూ స్వామినాధన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, పంటలకు కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని, బర్లీ పొగాకు పంటను టుబాకో బోర్డు పరిధిలోకి తీసుకురావాలని, పొగాకు, మిర్చి, శనగ ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన కోరారు. ధర్నాలో రైతులు కోట హరిప్రసాద్, చుండూరి రంగారావు, ఆచార్యులు విజయకుమార్, రైతులు ఉన్నారు.

ఆధునిక వ్యవసాయంతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-పర్చూరు: వ్యవసాయంలో ఆధునిక యంత్ర పరికరాలతో ఖర్చులు తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించ వచ్చునని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహనరావు తెలిపారు. మండలంలోని గర్నెపూడి, కొల్లావారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రాయితీపై గొర్రులు, ట్రాక్టర్ ఇంప్లిమెంట్స్, రొటోవేటర్, స్ప్రేయర్లు తదితర యంత్రపరికరాలను పొందవచ్చునని తెలిపారు. బాపట్ల జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ రత్నకుమారి, మండల వ్యవసాయ అధికారి రామ్మోహనరెడ్డి మాట్లాడుతూ పంట మార్పిడి విధానంతో తెగుళ్ళ నివారణ జరుగుతుందని, విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వీఏఏలు హేమవర్ధని, జి.నవీన్, రైతులు ఉన్నారు.

వేసవిలో దుక్కులు దున్నుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు వేసవిలో లోదుక్కులు దున్నుకోవాలని జిల్లా వనరుల కేంద్రం(డిఆర్సి) ఏవో శేషమ్మ చెప్పారు. మండలంలోని ఉమామహేశ్వరపురం, నాయుడుపాలెం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో పొలాలను లోతుగా దుక్కులు దున్నుకోవడం వలన చీడపీడలు నివారించుకోవచ్చు అన్నారు. మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారూఖ్ మాట్లాడుతూ ఖరీఫ్ పంట కాలమునకు ముందు పచ్చి రొట్ట పైర్లను సాగు చేసి బాగా పెరిగిన తర్వాత భూమిలో కలియ దున్నడం వలన మట్టి కింద పడిపోయి భూసారని సమృద్ధిగా పెంచి పంటలకు బలాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డి.రాము, రైతులు పాల్గొన్నారు.

14న ఏపీటీఎఫ్ ప్రాంతీయ సదస్సు

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన గిద్దలూరులో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీటీఎఫ్ మండల శాఖా అధ్యక్షులు ఎం. హరిబాబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్వీ ప్రసాద్ రావులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంతీయ సదస్సుకు ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు హాజరవుతున్నారని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు.

ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దోర్నాలలో బుధవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించిన వైస్సార్సీపీ నాయకులు. మండల పార్టీ అధ్యక్షులు గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నటరాజ్ సెంటర్లో వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త గుమ్మ పద్మజ యల్లేష్, ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, సే క్షావలి, కాసింపిరా, బొమ్మలాపురం ఎంపీటీసీ భర్త పొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి, మరియు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సలీం కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రాచర్ల : రాచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న షేక్ సలీం (46) ఈ మధ్యకాలంలో అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు వారి కుటుంబాని పరామర్శించి 40 రోజుల కార్యక్రమానికి రాచర్ల జనసేన నాయకులు కలిసి వారి వారి కార్యక్రమం ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు (10,000) ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాయుడు, అలిశెట్టి వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి వెంకటరావు, షేక్ సలీం,హనుమంతుల బాల కోటేశ్వరరావు, వేశపోగు చిన్న మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర స్థాయి బండ లాగుడు పోటీలు

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ నేత, అన్నదాత, మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. కొమరోలు మండలంలోని తిమ్మారెడ్డిపల్లె గ్రామంలో వెలసిన తిరుమలనాథస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను నిర్వహించనున్నారు. మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కామూరి రమణారెడ్డి ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. గెలుపొందిన వారికి వరుసగా 5 నగదు బహుమతులను మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో కామూరి రమణా రెడ్డి అందించనున్నారు. వరుసగా 5 నగదు బహుమతులు 40,000, 30,000, 20,000, 15,000, 10,000 అందిస్తున్నట్లు దేవాలయ నిర్వాహకులు తెలిపారు.

వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కొమరోలు : జడ్పిటిసి సారె వెంకట నాయుడు నివాసంలో వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెడ్పిటిసి సారె.వెంకట నాయుడు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ షేక్ మౌలాలి, ఎంపీటీసీలు సుభాని, తిరుపతి రాజు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ రవికుమార్, వార్డ్ మెంబర్ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఫీజు పోరు నిరసన దీక్ష కోసం ఒంగోలు బయలుదేరి వెళ్లారు.

సంక్షేమం, అభివృద్ధే వైసీపీ ప్రధాన లక్ష్యం..

విశాలాంధ్ర-దొనకొండ: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమంటూ మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి తెలిపారు. వైఎస్ఆర్సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా బస్టాండు సెంటర్లో పార్టీ జెండా ఆవిష్కరించి, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి, అల్పాహారంగా పొంగల్ను పంచి పెట్టారు. ఈ సందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ 2009లో పార్టీ ఆవిర్భావం తర్వాత జగనన్న నేతృత్వంలో పెను సంచలనాలను సృష్టిస్తూ దేశం యావత్తూ వైసీపీ పాలన వైపు చూసేలా చేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై జగనన్న నాయకత్వంలో జరుగుతున్న ప్రతి పోరాటంలో దర్శి ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి నాయకత్వంలో మండలం నుండి పెద్ద ఎత్తున పాల్గొంటామని తెలిపారు. అనంతరం ఒంగోలులో జరిగిన యువత పోరులో పాల్గొనేందుకు తరలి వచ్చిన సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలకు ఆయన పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యాక్టివ్ సెక్రటరీ బత్తుల వెంకటసుబ్బయ్య యాదవ్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు కాలూరి రమణయ్య, తమ్మనేని సుబ్బారెడ్డి, తాళ్లూరి నగేష్, కసిబిసి నాగరాజు, గొంగటి పోలిరెడ్డి, భీమిని వెంకటేశ్వర్లు, పిక్కిలి అంకయ్య, పులిమి శివ, ఎగ్గోని క్రిష్ణారెడ్డి, ఇండ్ల శ్రీనివాసరావు, కె.ప్రసాద్, రహమత్బేగ్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట మార్పిడి ప్రయోజనాలపై అవగాహన

విశాలాంధ్ర-గిద్దలూరు : అంబవరం, వెల్లుపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పంట మార్పిడి-ప్రయోజనాలు గురించి తెలిపారు. ఒకే భూమిలో ఏటా ఒకే పంటను కాకుండా వేరువేరు పంటలు పండించడానికి పంట మార్పిడి అంటారు. ఒకే పంటను ఏళ్ల తరబడి పండించడం వలన చీడపీడలకు ఎల్లప్పుడూ ఆహారం సమృద్ధిగా లభించి వాటి ఉధృతి ఎక్కువగా అవుతుంది. ఆ విధంగా పంట మార్పిడి పాటించడం వలన పంటను ఆశించే కొన్ని రకాల చీడపురుగులను, తెగుళ్లను, సమస్యాత్మకంగా ఉన్న కలుపు మొక్కలను, నేల ద్వారా సంక్రమించే తెగుళ్ల వృద్ధిని అరికట్టవచ్చును.సస్యరక్షణకు వాడే రసాయనిక మందుల ఖర్చులు తగ్గించవచ్చు. వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చును. వివిధ రకాల వేరు వ్యవస్థలు భిన్నంగా పెరిగే పంటలను పంట మార్పిడి కోసం ఎంచుకోవాలి. ఇవి నేలలోని వివిధ పొరల్లో పోషకాలను తీసుకుంటాయి. కంది, పత్తి ఆముదం, పొద్దుతిరుగుడు వంటి పంటలు నేల లోపల పొరల నుంచి పోషకాలు తీసుకుంటాయి. వేరు బుడిపెల ద్వారా వాతావరణంలోని నత్రజనిని నేలలో స్థిరీకరిస్తుంది. సూక్ష్మజీవుల చర్యల వల్ల ఎంజైములు ఉత్పత్తి పెరుగుతుంది అని రైతులకు తెలియజేశారు. ఉద్యాన శాఖ అధికారి పి.విష్ణు ప్రియ మాట్లాడుతూ ఉద్యాన శాఖలో అమలయ్యే వివిధ రకాల పథకాలు, సబ్సిడీ విధానాలు గురించి తెలియజేశారు. వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు శేఖర్, మహమ్మద్ నూర్ పాల్గొన్నారు.

తాటిచెర్ల, దద్దవాడ గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని దద్దవాడ మరియు తాటిచెర్ల గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భూసార పరీక్ష ఆవశ్యకతను,దాని వల్ల కలిగే లాభాలు, మట్టి నమూనా సేకరణలో వివిధ దశలు, మట్టి నమూనా సేకరణ లో తప్పనిసరిగా తీసుకోవలిసిన జాగ్రత్తలు, ప్రయోగశాలలో పరీక్ష పంపే విధానం, సమగ్ర పోషక యాజమాన్యం ద్వారా రైతులకు మేలు చేసే విధంగా పలు అంశాలను చర్చించారు. మట్టి నమూనాలను గట్ల ప్రక్కన, చెట్ల నీడలో, నీళ్లు నిలబడే చోట, గుంటల్లో మొదలైన చోట్ల తీయరాదని అలాగే మట్టి నమూనాలు తప్పనిసరిగా చదరంగా ఉన్న చోటే తీయాలని, ఒక మట్టి నమూనా విశ్లేషణ 5 ఎకరాలకు సరిపడ భూమిలో మట్టి నమూనాలు తీసినట్లు అర్థం చేసుకోవాలని తెలిపారు. అలాగే మట్టి నమూనాలను ఖచ్చితంగా ఆకారంలోనే తీసుకోవాలని, తరువాత చుట్టు పక్కల భూమిలోని అన్నీ పొరలు వచ్చేట్లు నమూనా సేకరించాలని, తరువాత నీడలో ఆరబెట్టి చతుర్భజన పద్ధతి ద్వారా చివరికి 500 గ్రాముల మట్టిని నమూనాగ పరిగణలోకి తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ, పట్టు పరిశ్రమ సహాయకులు మల్లేశ్వరి, నాగూర్ బి, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి వెలిగొండ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె పంచాయతీలో గల వెలుగొండ క్షేత్రంలోని వెలుగొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కొలువైన శ్రీ లక్ష్మీ అలివేలుమంగ సమేత వెలుగొండ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నేడు అనగా 13వ తేదీ గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. నేడు గురువారం అంకురార్పణతో ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు ఈనెల 25వ తేదీ ధ్వజా రోహణతో ముగియనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఈదులు చెన్నకేశవరెడ్డి ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కుందూరు కాశిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. 14న ధ్వజారోహణ కళ్యాణోత్సవం 15న చంద్రవాహనం 16న వ్యాలీ వాహనం 17న సింహ వాహనం 18న హంస వాహనం 19న శేష వాహనం 20 హనుమంత వాహనం 21న గరుడోత్సవం 22న గజోత్సవం 23న రథోత్సవం 24న అశ్వ వాహనం 25న పూర్ణాహుతి ధ్వజారోహణతో ఈ బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు వారు పేర్కొన్నారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా 21 నుంచి 23వ తేదీ వరకు వెలిగొండ దేవస్థానం ఆలయ ఆవరణలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కుందూరు కాశిరెడ్డి టిడిపిమండల పార్టీ నాయకులు జవ్వాజి భాషపతి నాయుడు మేకల వారి పల్లి రెడ్ల సంఘం దేవస్థానం కమిటీ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలపరదర్శన్ పోటీలు నిర్వహించనున్నారు. 22వ తేదీ రాత్రికి తిరునాల సందర్భంగా విద్యుత్ ప్రభలు ప్రభలపై పాట కచేరీలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు. 21 నుంచి 23వ తేదీ వరకు మార్కాపురం పొదిలి కనిగిరి ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నారు. వివిధ వర్గాల అన్నదాన సత్రాల నుంచి ఉచిత భోజన ఏర్పాట్లు కల్పించనున్నారు. తిరునాళ్లకు వచ్చేది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి చెన్నకేశవరెడ్డి ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కాశిరెడ్డిలు తెలిపారు. తిరునాళ్లకు వచ్చేటి భక్తులకు కొనకనమిట్ల వైద్యాధికారి డాక్టర్ ఎస్వీబాలయ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వ హిస్తున్నారు. తిరునాళ్లకు వచ్చే డి భక్తుల కోసం ట్యాంకర్ల ద్వారా ఉచిత మంచినీటి సరఫరాను రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామ్సాని రామిరెడ్డి టిడిపి నాయకులు కుందూరు కాశిరెడ్డి తాతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి జవ్వాది చిన్న కాశయ్య కల్పించనున్నారు.